ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి



జక్కాపూర్‌లో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

ఇర్కోడులో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

జక్కాపూర్, ఇర్కోడులో రాస్తారోకో చేసిన బీఆర్ఎస్ నాయకులు, రైతులు

నారాయణరావుపేట, జనవరి 8 : అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామన్న హామీని పక్కనబెట్టి రూ.12 వేలు ఇస్తామని ప్రకటించి రైతులను మోసగించిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, మాజీ ఎంపీపీ బాలకృష్ణ, సీనియర్ నాయకుడు ఎల్లారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జక్కాపూర్‌లో సిద్దిపేట, సిరిసిల్ల రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసి ధర్నా నిర్వహించారు. మాజీ సర్పంచ్‌లు ఆంజనేయులు, నారాయణ, మాజీ ఎంపీటీసీ భాను, బీఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, శ్రీనివాస్, సుధాకర్, రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు, రైతుల ధర్నా

సిద్దిపేట అర్బన్, జనవరి 8 : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడులో బీఆర్ఎస్ నాయకులు, రైతులు రాస్తారోకో నిర్వహించారు. దీంతో ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తక్షణమే రైతులకు ఎకరానికి రూ.15 వేలు ఇవ్వడంతో పాటు అర్హులైన రైతులందరికీ పంటరుణమాఫీ, అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కోర్టు భవనాన్ని పరిశీలించిన జిల్లా జడ్జి

చేర్యాలలో కోర్టు భవనం ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా జడ్జి సాయి రమాదేవి

చేర్యాల, జనవరి 8 : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ భవనంలో జూనియర్ సివిల్ (సెషన్స్)కోర్టును ఈ నెల 11న ప్రారంభించనుండడంతో బుధవారం జిల్లా జడ్జి సాయి రమాదేవి, కలెక్టర్ ఎం.మను చౌదరితో కలిసి పరిశీలించారు.మున్సిపల్ రెవెన్యూ, పోలీస్, బార్ కౌన్సిల్ సభ్యులు కోర్టు ప్రారంభం రోజు నిర్వహించాల్సిన విధులను జిల్లా జడ్జి ఆదేశించారు.గత పర్యటన సందర్భంగా కోర్టులోకి వచ్చే మార్గంలో ఎలాంటి గుంతలు కనబడకుండా పూడ్చాలని, కోర్టు ఆవరణలో ప్లాంటేషన్, మెట్లకు రెయిలింగ్ చేయాలని, కోర్టులోపల ఫర్నిచర్ తదితర వాటిని ఏర్పాటు చేయాలని ఆదేశించిన నేపథ్యంలో పనులు పూర్తి చేశారో తెలుసుకోవడంతో పాటు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.వీరి వెంట ఆర్డీవో సదానందం, డీఎల్పీవో మల్లిఖార్జున్, ఏసీపీ సతీశ్, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, తహసీల్దార్ సమీర్‌హైమద్‌ఖాన్, ఎంపీడీవో మహమ్మద్ అలీ, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థుల ఫొటోలతో క్యాలెండర్

విద్యార్థుల ఫొటోలతో ఉన్న క్యాలెండర్లు అందజేస్తున్న ఉపాధ్యాయుడు

చేర్యాల, జనవరి 8 : మండలంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థుల ఫొటలతో నాగపురి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు బోకూరి బాల్‌రెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్‌ను రూపొందించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు రూపొందించిన క్యాలెండర్‌ను హెచ్ఎం టి.కిషన్ బుధవారం పాఠశాలలో ఆవిష్కరించారు.అనంతరం విద్యార్థుల ఫొటోలతో ఉన్న క్యాలెండర్లతో పాటు పెన్నులు, పెన్సిళ్లను ఉపాధ్యాయుడు బాల్‌రెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఉపాధ్యాయులు డి.అయిల్‌రెడ్డి, ఆంజనేయులు, విజయ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 8: మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వచ్ఛంద కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) వైద్య బృందం బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యుడు సలీం విద్యార్థులకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. రక్తహీనత లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

అక్కన్నపేట, జనవరి 8: మండలంలోని గౌరవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన క్రీడాకారులు ఈ నెల 4 నుంచి 7వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా మల్కాజిగిరిలో జరిగిన రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చారు. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనంతుల జ్యోతి, ఉపాధ్యాయ బృందం రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు సంజన, రేణుక, శ్రీనిధి, వ్యాయామ ఉపాధ్యాయుడు జంగపల్లి వెంకటనర్సయ్యను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ్ బాబు, చంద్రారెడ్డి, ఏవీఆర్, రైసా, నస్రీన్, మంజుల, మాడిశెట్టి రమాదేవి పాల్గొన్నారు.

రోడ్డు భద్రత అందరి బాధ్యత

మాట్లాడుతున్న ఎంవీఐ శంకర్‌నారాయణ

సిద్దిపేట టౌన్,జనవరి 8 : రోడ్డు భద్రత అందరి బాధ్యత అని జిల్లా రవాణా శాఖ అధికారి కొండల్‌రావు, ఎంవీఐ శంకర్‌నారాయణ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని రోడ్డు నిబంధనలపై బుధవారం వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లవద్దన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,నాలుగు చక్రాల వాహనాలను నడిపే వారు విధిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలను నడపవద్దని అందరూ లైసెన్స్ పొందాలన్నారు.ఫిట్‌నెస్ లేని వాహనాలు రోడ్డు ఎక్కింతే సీజ్ చేస్తామని హెచ్చరించారు.నిబంధనలు అతిక్రమిస్తే మోటార్ వాహన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎంవీఐ శంకర్‌నారాయణ,టూటౌన్ సీఐ ఉపేందర్,కానిస్టేబుల్ రవీందర్,జయలక్ష్మి, సిబ్బంది హషర్ఫ్,రాము పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో అల్పాహారం పంపిణీ

అల్పాహారం అందజేస్తున్న జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి రవీందర్‌రెడ్డి

చిన్న కోడూరు, జనవరి 8: వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి కె.రవీందర్‌రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఇంటర్ వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు 50 రోజుల వరకు స్టడీ అవర్స్ మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజూ మూడు గంటలకు అల్పాహారం అందించాలని, దానికి అవసర మయ్యే ఖర్చును ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం సమకూర్చడం జరుగుతుందన్నారు. అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నందుకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు. అధ్యాపక బృందం నరసింహచారి, రవి, నాగేందర్, కృష్ణ, వెంకట కృష్ణ, ప్రసాద్, కరుణాకర్ రెడ్డి, సునీత, మౌనిక, సౌమ్య, కనకయ్య పాల్గొన్నారు.

జాతీయ స్థాయి శిక్షణకు ఉపాధ్యాయుడు నాగరాజు

దుబ్బాక,జనవరి 8: జాతీయ స్థాయి శిక్షణకు దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూ ల్ (ఆదర్శ పాఠశాల) పొలిటికల్ సైన్స్ ఉపాధ్యా యుడు నాగరాజు ఎంపికయ్యారు. నెల 8 నుంచి 28 వరకు ఢిల్లీలో సీసీఈఆర్టీ ఆధ్వర్యంలో జరిగే జాతీ య విద్యా విధానం 2020పై శిక్షణకు హాజ రుకానున్నారు. నూతన విద్యా విధానంలో మార్పులు, పాఠశాలల పనితీరు తదితర అం శాలపై శిక్షణ కల్పించనున్నారు. తెలంగాణ నుంచి 10 మంది ఉపాధ్యాయులు ఎంపిక కాగా ఇందులో లచ్చపేట మోడల్ స్కూ ల్ ఉపాధ్యాయుడు నాగరాజు ఎంపికకావడంపై పాఠశాల ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

హుస్నాబాద్‌లో నేడు, రేపు తాలూకా స్థాయి క్రీడలు

హుస్నాబాద్, జనవరి 8:హుస్నాబాద్ పట్టణంలోని మినీ స్టేడియంలో వాజ్‌పేయ్ యువజనం సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9,10 తేదీల్లో తాలూకా స్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు బత్తుల శంకర్ బాబు తెలిపారు. 15నుంచి 29ఏండ్ల యువతీ యువకులకు కబడ్డీ, షటిల్, వాలీ బాల్, 400మీటర్ల పరుగుపందెం తదితర క్రీడలు ఉంటాయన్నారు. అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని శంకర్‌బాబుతో పాటు జాల శ్రీనివాస్, అనంతస్వామి, రామ్‌ప్రసాద్ కోరారు.

పతంగుల దుకాణాల్లో తనిఖీ

తనిఖీ చేస్తున్న పవన్‌కుమార్

గజ్వేల్, జనవరి 8: పట్టణంలోని పతంగుల దుకాణాలను బుధవారం అటవీ అధికారులు తనిఖీలు చేశారు. చైనా మాంజా అమ్మకంతో పక్షుల ప్రాణాలకు అపాయం కలుగుతుందని, అందుకు నిషేధిత మాంజాను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సెక్షన్ అధికారి పవన్‌కుమార్ సూచించారు. కార్యక్రమంలో అధికారులు కిశోర్, ప్రసాద్, స్వామి, రాజు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో కంపోస్టు ఎరువు తయారీ పరిశీలన

గజ్వేల్, జనవరి 8: కంపోస్టు ఎరువు తయారీ విధానం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను మున్సిపల్ కమిషనర్ నర్సయ్య సిబ్బందికి తెలియజేశారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల్లో చెత్త సేకరణను పరిశీలించి డంపింగ్ యార్డులో జరుగుతున్న వేర్వేరు విధానాలను పరిశీలించారు. విండ్రో కంపోస్టు తయారీలో ఎలాంటి ప్లాస్టిక్ వ్యర్థాలను రాకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖోఖో పోటీలకు రాయపోల్ విద్యార్థిని కీర్తన ఎంపిక

రాయపోల్,జనవరి 8 : రాష్ట్ర స్థాయి సీనియర్ ఖోఖో పోటీలకు రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కీర్తన ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు,పీడీ గోవర్ధన్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9 నుంచి 11వతేదీ వరకు వరంగల్‌లో నిర్వహించే సీనియర్ ఖోఖో పోటీలో ఆమె పాల్గొంటారని పేర్కొన్నారు.

రంగనాయకసాగర్ నీళ్లతో చెరువులు నింపాలి

గంగాపూర్‌లో ఎండిపోయిన కాలువను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు వేణు

బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు వేణు

చిన్నకోడూరు, జనవరి 8: రంగనాయక సాగర్ నీళ్లతో తక్షణమే చెరువులు నింపి యాసంగికి సాగునీరు విడుదల చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గుండెల్లి వేణు డిమాండ్ చేశారు. బుధవారం చిన్నకోడూరు మండలం గంగాపూర్‌లో ఎండిపోయిన కాలువలను రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులపై చిత్తశుద్ధి లేదన్నారు. రైతులను విస్మరించి సొంత లాభం కోసం రేవంత్ రెడ్డి పాకులాడుతున్నాడని మండిపడ్డారు. వరి నాట్లు చివరి దశకు చేరుకున్నాయని, రిజర్వాయర్ నీళ్లు విడుదల చేయకపోతే నాట్లు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నప్పుడు స్థానిక మాజీ మంత్రి హరీశ్‌రావు వరికోతలు పూర్తికాగానే రంగనాయకసాగర్ నుంచి నీరు వదిలి చెరువులు, కుంటలు నింపి రైతులకు సాగునీటి కొరత లేకుండా చేశారన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రైతులపై ఏమాత్రం ప్రేమ ఉన్నా తక్షణమే రంగనాయకసాగర్, అన్నపూర్ణసాగర్ నుంచి నీరు వదిలి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు కొలుపుల లచ్చయ్య, ఎర్ర సాయిలు, కొత్తపల్లి రాజు, కొప్పుల రాజలింగం, మన్నె శ్రీనివాస్, కనకయ్య పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయద్దు

కప్పలకుంటను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

సిద్దిపేట, జనవరి 8: బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయవద్దని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ సూచించారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని 32వ వార్డులో ఆయన పర్యటించారు. మురుగు కాల్వల్లో చెత్త తొలిగింపు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కప్పలకుంట వద్ద ఉన్న చెత్తను వెంటనే తొలిగించాలని శానిటరీ సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని వివిధ ఫంక్షన్‌హాల్ యజమానులు, శుభకార్యాలు నిర్వహించుకునే గృహయజమానులు చెత్తను ట్రాక్టర్లు, ఆటోలకు అందజేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే ఫంక్షన్‌హాల్ నిర్వాహకులకు రూ .25 వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వాణిజ్య, వ్యాపార సముదాయాల ట్రేడ్ లైసెన్స్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

మాక్ పోలింగ్

ఐనాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్‌ను పరిశీలిస్తున్న జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి

కొమురవెల్లి, జనవరి 8 : మండలంలోని ఐనాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం మాక్ పోలింగ్‌నిర్వహించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ఏ విధంగా నిర్వహిస్తారో విద్యార్థులకు కండ్లకు కట్టినట్లు అర్థమయ్యేరీతిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంఈవో రమేశ్, మండల స్థాయి అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, అమ్మకమిటీ చైర్‌పర్సన్ లక్ష్మి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి

మాట్లాడుతున్న డాక్టర్ బీఎన్‌రావు

హుస్నాబాద్, జనవరి 8: యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని, తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే నిరుద్యోగ యువతీ యువకులు, పట్టభద్రులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పన కోసం కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బీఎన్‌రావు అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని బీఎల్ఆర్ బంకెట్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మానవ వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ, వాటిని వినియోగించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసినప్పుడే సంపూర్ణ అభివృద్ధి జరిగినట్లవుతుందని చెప్పారు. మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గంలోని యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీమోహన్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకుడు వీరసోమయ్య పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన

అక్కన్నపేటలో స్థల పరిశీలన చేస్తున్న పీడీ జయదేవ్‌ఆర్య

అక్కన్నపేట, జనవరి 8: మండలంలోని అంతకపేట క్రీడాప్రాంగణం సమీపంతో పాటు మండల కేంద్రంలోని 387 సర్వే నంబర్‌లో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయనున్న సోలార్ ప్లాంట్ కోసం బుధవారం డీఆర్డీవో పీడీ జయదేవ్‌ఆర్య స్థానిక తహసీల్దార్ అనంతరెడ్డితో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా నాలుగు ఎకరాల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి తద్వారా ఐదు కిలోమీటర్లలోని సబ్‌స్టేషన్‌కు విద్యుత్ సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం అంతకపేటతో పాటు అక్కన్నపేటలోని స్థలాలు పరిశీలించామన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో అడిషనల్ పీడీ మధుసూదన్, ఏపీఎం శ్రీనివాస్, గిర్దావర్ యాదగిరి, సీసీ తిరుపతి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రఘుపతి

రాయపోల్,జనవరి 8 : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదని రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి అన్నారు .బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

చేర్యాలలో సీఎం సహాయనిధి చెక్కు అందజేత

చేర్యాల, జనవరి 8 : పట్టణానికి చెందిన దొమ్మాట లచ్చవ్వకు ప్రభుత్వం నుంచి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించిన రూ.41,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం బాధితురాలికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివగారి అంజయ్య అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లచ్చవ్వకు చెక్కును మంజూరు చేయించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకాల పర్వతాలు యాదవ్, రాష్ట్ర నాయకులు ఏర్పుల మహేశ్, పట్టణ యూత్ అధ్యక్షుడు యాట భిక్షపతి పాల్గొన్నారు.

రెడ్డి సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నూతన అధ్యక్షుడు వంగ తిరుమల్‌రెడ్డి

ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సద్ది నాగరాజురెడ్డి

నూతన ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రారెడ్డి

సిద్దిపేట అర్బన్, జనవరి 8 : రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా వంగ తిరుమల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా నర్ర రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సద్ది నాగరాజురెడ్డి, జాయింట్ సెక్రటరీగా అంకిల్ల వేణుగోపాల్‌రెడ్డి, కోశాధికారిగా అంకిల్ల వెంకటేశ్వర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మాధవరెడ్డి గారి గోపాల్‌రెడ్డి, తడిసిన సుమన్‌రెడ్డి, ముద్దం రామచంద్రారెడ్డి, రావిపల్లి ప్రవీణ్‌రెడ్డి, అందె శ్రీనివాస్‌రెడ్డి, శారకొండ రవీందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు తిరుమల్‌రెడ్డి మాట్లాడుతూ.. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరి సహకారంతో రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు కృషి చేస్తానన్నారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

ముగ్గుల పోటీల విజేతలతో హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్

హౌసింగ్ బోర్డ్ కాలనీలో ముగ్గులపోటీలో పాల్గొన్న మహిళలు

ముగ్గుల పోటీలో బహుమతులు అందుకున్న మహిళా ఉద్యోగులు

హుస్నాబాద్, జనవరి 8: పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో బుధవారం ఆర్యవైశ్య మహిళా పట్టణ విభాగం ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా రంగురంగులతో అందంగా ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ అయిలేని అనితారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు గౌరిశెట్టి సునీత, ప్రధాన కార్యదర్శి యాంసాని భాగ్య, కోశాధికారి గోగుల రాధిక, రాష్ట్ర సహాయ కార్యదర్శి మాడిశెట్టి హేమలత, జిల్లా విభాగం ప్రధాన కార్యదర్శి చొల్లేటి లత, వనిత క్లబ్ అధ్యక్షురాలు కవిత పాల్గొన్నారు

హౌసింగ్ బోర్డు కాలనీలో...

సిద్దిపేట అర్బన్, జనవరి 8 : సిద్దిపేట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో బుధవారం జిల్లా రెడ్డి జేఏసీ, సిద్దిపేట జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో సంక్రాతి సంబురాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ అయిలేని అనితారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు గౌరిశెట్టి సునీత, ప్రధాన కార్యదర్శి యాంసాని భాగ్య, కోశాధికారి గోగుల రాధిక, రాష్ట్ర సహాయ కార్యదర్శి మాడిశెట్టి హేమలత, జిల్లా విభాగం ప్రధాన కార్యదర్శి చొల్లేటి లత, వనిత క్లబ్ అధ్యక్షురాలు కవిత పాల్గొన్నారు

సిద్దిపేటలో....

సిద్దిపేట కమాన్, జనవరి 8 : జిల్లా కేంద్రంలో టీఎన్జీవో జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి విక్రమ్‌రెడ్డి మాట్లాడారు. టీఎన్జీవో సహా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, కోశాధికారి అశ్వక్‌అహ్మద్, నాగేశ్, సుమన్, వినయ సుకుమారి, జబీనాసుల్తానా, జమునరాణి, అరుణ, అనురాధ, శ్యామలాదేవి, శ్వేత, ప్రియాంక పాల్గొన్నారు.

గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తి అరెస్టు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 8: మద్దూరు మండలంలోని నర్సాయపల్లికి చెందిన మహ్మద్ షబ్బీర్ తన ఇంటి వద్ద గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు అందిన సమాచారం మేరకు అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహ్మద్ షబ్బీర్ కొన్నాళ్లుగా తన ఇంటి వెనుకాల ఉన్న పాడుబడిన స్థలంలో కొన్ని గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. గంజాయి మొక్కల నుంచి తీసిన ఆకులను ఆరబెట్టిన అనంతరం వాటిని బీహార్‌కు చెందిన కూలీలకు విక్రయించి సొమ్ములేసుకుంటున్నట్లు తెలిపారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ అధికారుల సహకారంతో షబ్బీర్ ఇంటితో పాటు పరిసరాల్లో సోదాలు నిర్వహించగా గంజాయి మొక్కలు లభ్యమైనట్లు తెలిపారు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి చేర్యాల సీఐ శ్రీను ఆధ్వర్యంలో విచారణ చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితుడి వద్ద 38 గ్రాముల గంజాయి, రెండు గంజాయి మొక్కలు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వివరించారు. సమావేశంలో ఏఎస్సై విజయ్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ జనార్దన్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

పిల్లల సంరక్షణ బాధ్యత తీసుకుంటాం

గజ్వేల్, జనవరి 8: పిల్లల సంరక్షణ బాధ్యత తీసుకుంటామని బాలల సంరక్షణ అధికారి రాజు తెలిపారు. మండలంలోని బంగ్లావెంకటాపూర్ గ్రామానికి చెందిన దర్శనం నాగమణి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె భర్త నర్సింహులు తప్పిపోవడంతో ఆమె అంత్యక్రియలను గ్రామస్తులు చేశారు. వారి ముగ్గురు పిల్లలు రాజ